జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

సోమవారం | 13 | జనవరి | 2025 ◆ పేజీలు : 8



# నేడే భోగ భాగ్యాల భోగి



*జగిత్యాల, జనవరి 12, (ప్రజాజ్యోతి)*

భోగి పండుగ రోజు చిన్నారుల తలల మీద రేగు పండ్లను మాత్రమే పోస్తారు..... మిగతా ఏ పండ్లనూ పోయరుబోగి పండ్లు అంటే రేగు పండ్లు. ఇది సూర్యునికి ప్రీతిపాత్రమైన పండుగ. సూర్యుని రూపం, రంగు, పేరు కలిగిన రేగుపండ్లతో నాణేలను కలిపి పిల్లల తలపై పోస్తారు. సూర్య భగవానుని అనుగ్రహం పిల్లలపై ప్రసరించి ఆరోగ్యం కలగాలనే సంకేతంతో బోగిపండ్లు పోస్తారు. అంతేగాక మనశాస్త్రాలలోఏమున్నదంటేరేగుపళ్ళనిసంస్కృతంలోబదరీఫలాలంటారు. పూర్వం నర నారాయణులు బదరీ వనంలో తపస్సు చేశారు. అక్కడ తపస్సు చేసుకుంటూ వాళ్ళు రోజూ చుట్టుపక్కల వున్నచెట్లనుంచి ఒక్క రేగు పండుని

మిగతా 2 లో...





# రాజకీయాలకు అతీతంగా...

# అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు

**ప్రభుత్వ పథకాలు చరిత్రలో నిలిచిపోతున్నాయి...**

**అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తాం...**

**వచ్చే నెల నుండి రేషన్ కార్డు ద్వారా 6 కిలోల సన్న బియ్యాన్ని అందజేస్తాము**

**కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

*కరీంనగర్ బ్యూరో, జనవరి 12, (ప్రజాజ్యోతి)*

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక, సమీక్ష సమావేశం కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్న ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చరిత్రలో నిలిచిపోనున్నాయని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు మునుపెన్నడూ చూడలేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి యోగ్యమైన భూమికి పంట వేసినా, వేయకపోయినా సంవత్సరానికి రూ.12000 రైతు భరోసా ఇవ్వనున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ. 7500 కోట్ల రైతు భరోసా సొమ్ము రైతుల అకౌంట్లో వేసామని తెలిపారు. రైతు భరోసా పథకం అమలుపై క్యాబినెట్ సబ్ కమిటీ వేసి అన్ని జిల్లాలు పర్యటించి రైతు భరోసా విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రోడ్లు, రియల్ ఎస్టేట్ స్థలాలు, సాగుకు యోగ్యంలేని భూములకు రైతు భరోసా ఇవ్వబోమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12,000 ఇస్తామని తెలిపారు. వ్యవసాయ కూలీలు గత సంవత్సరంలో కనీసం 20 రోజులపాటు ఉపాధి హామీ పథకం పని చేసి ఉండాలని తెలిపారు. వ్యవసాయ కూలీలకు ఈ స్థాయిలో ఆర్థిక సాయం స్వతంత్ర భారత చరిత్రలో ఎన్నడూ, ఎక్కడా అందలేదని వివరించారు. పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వడానికి ముందుకు వెళ్లలేదని అన్నారు. తెలంగాణలో గత ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు 90 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉండేవని, అధికారంలోకి వచ్చాక కేవలం 4 9వేల కొత్త కార్డులు

మిగతా 2 లో...

# వణికిస్తున్న చలి 'పులి'

*రామగిరి, జనవరి 12 (ప్రజాజ్యోతి)*



చలి పులి ప్రజలను వణికిస్తోంది. వారం రోజులుగా చలి తీవ్రత పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతున్నాయి. దీనితో ప్రజలు చలితీవ్రతను తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం చలి మరింత పెరిగింది. సోమ, మంగళవారాల్లో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో చలిబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఆదివార జిల్లాలోని రామగుండంలో కనిష్ట ఉష్ణోగ్రతలు 14.6 డిగ్రీలకు పడిపోయాయి. చలి తీవ్రత అధికం కావడంతో చలి నుంచి తట్టుకునేందుకు అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉదయం ఏడు గంటల వరకూ చలి తీవ్రత తగ్గక పోవడంతో ఇంట్లో నుంచి బయటకు వచ్చేందుకు ప్రజలు జంకుతున్నారు. చలి తీవ్రత అధికంగా ఉన్నందున వృద్దులు, పిల్లలు, వ్యాధిగ్రస్తులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. సాయంత్రం 6 నుంచి ఉదయం 6 గంటల వరకు పొగమంచు ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

# పతంగులు ఎగిరేసేటప్పుడు పిల్లలపై నిర్లక్ష్యం వద్దు

**సంక్రాంతి పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి**

**డిఎస్పి అడ్లూరి రాములు**

*మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 12, ప్రజాజ్యోతి:*




మెట్ పల్లి పట్టణంలోని డి ఎస్పి కార్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా డిఎస్పి అడ్లూరి రాములు, సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ ఐ కిరణ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రాములు మాట్లాడుతూ.. కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ ప్రజలకు ముందుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు పతంగులు ఎగారావేసె క్రమంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహారించాలని పెద్ద భవనాలు, కరెంటుకు దూరంగా ఉండాలని సూచించినారు, ముఖ్యంగా చైనా మాంజను వినియోగించకూడదని దానివల్ల ప్రజల ప్రాణాలు పోయే అవకాశం ఉన్నందున ప్రభుత్వం చైనా మాంజను నిషేధించిందని అన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు దొంగతనాలు జరగకుండా ఉండాలంటే ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇచ్చి ప్రజలు సహకరించగలరని తెలిపినారు. కోడిపందాలకు ఇతర వ్యాసనాలకు ప్రజలు దూరంగా ఉండి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

## నేడే భోగ భాగ్యాల భోగి

(మొదటి పేజీ తరువాయి...)

ఆహారంగా తీసుకునే వాళ్లు. సాక్షాత్తూ నారాయణుడు అక్కడ తిరుగుతూ, రేగు పళ్ళని తింటూ, ఆ ప్రదేశాల్నీ, వృక్షాలనీ, వనాన్నీ స్పృశించి ఆశీర్వదించారు. ఆ ప్రదేశమే బదరీ క్షేత్రం. బదరీ ఫలాలు నారాయణుడిచే స్పృశించబడి సాక్షాత్తూ ఆ దేవదేవుని ఆశీస్సులు పొందాయి కనుక ఆ పళ్ళను ఎవరు వాడినా సిరిసంపదలు, భోగ భాగ్యాలతో తులతూగుతారంటారు. అందుకే భోగినాడు పెద్దవారు పిల్లలకి భోగి పళ్ళుపోసి ఆశీర్వదిస్తారు. వారి ఆశీర్వచనాలతో బాటు ఆ నారాయణుడి ఆశీస్సులు కూడా వారికి అందుతాయనే నమ్మకంతో పురాణ కాలం నుండి దీనిని ఆచరిస్తూ వస్తున్నారు.

## నేడు అరుదైన రోజు

భోగి, పౌర్ణమి, ఆరుద్ర నక్షత్రం, సోమవారం కలిసి వస్తే శివ ముక్కోటి అంటారు. 110 సంవత్సరాల తర్వాత అద్భుతం 2050 వరకు మళ్ళీ ఇలాంటి రోజు రాదు అని అంటున్నారు ఈ సందర్భంగా పూరని పేట లో గల శ్రీ శివపంచాయత్ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగును అని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యులు తెలియచేశారు ఈ సందర్భంగా స్వామివార్లకు అభిషేకం నిర్వహించ బడును అని తెలిపారు ఈ కార్యక్రమనికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యుడు కమటాల శ్రీనివాస్



**జగిత్యాల, జనవరి 12, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులుగా కమటాల శ్రీనివాస్ నియామకంలో సహకరాన్ని అందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన కమటాల శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పూటూరి నవీన్, ప్రధాన కార్యదర్శి బొడ్ల రాజు వాసవి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు పల్లెర్ల రాజు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ తో పాటు పలువురు వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ఓట్లు అన్ని మావి ఓటర్ల బతుకులు ఎండమావి అక్షర సూర్యుడు అలిశెట్టి గారి మాటలు అక్షర సత్యం

**జగిత్యాల, జనవరి 12, (ప్రజాజ్యోతి)**



కవి, చిత్రకారుడు, ఫోటోగ్రాఫర్ గా చివరకంటూ సమాజం కోసమే తండ్లాడిన ప్రజాకళాకారుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి ఒకటే రోజు కావడం యాధృచ్చికమే అని దావా వసంత సురేష్ అన్నారు. ఈ సందర్భంగా అలిశెట్టి ప్రభాకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ ఈ సందర్భంగా దావా వసంత సురేష్ మాట్లాడుతూ దారితప్పిన సామాజిక పోకడలను పదునైన పదాలతో కూడిన సునిశిత వ్యంగ్యంతో సరిదిద్దే ప్రయత్నం చేశాడు పేదరికం పట్ల, మహిళా సమస్యల పట్ల, పల్లె పట్నం బాధల పట్ల సమస్త సామాజిక రంగాలలో అసమానతలు, అన్యాయాల పట్ల తన కవితల బాణాలను గురిపెట్టి కొడుతూ సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాల తరఫున బాధ్యత కలిగిన సైనికుడుగా అక్షర పోరాటం చేసినవారు అలిశెట్టి ప్రభాకర్ అని అన్నారు. సామాజిక బాధ్యతలే తప్ప తన ఇంటి బాధ్యత, తన వంటి బాధ్యత కూడా పట్టకుండా తన జీవితాన్ని కళకు, కవిత్వానికి అంకితం చేసిన త్యాగశీలి అలిశెట్టి ప్రభాకర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ అధ్యక్షుడు భోగ గంగాధర్ మాజీ ఏఎంసీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్ కౌన్సిలర్లు మేక పద్మ పవన్ , దాసరి లావణ్య నాయకులు చింతగంగాధర్ వెంకటేశ్వర్లు వోల్లాల గంగాధర్ రీజ్వన్ భారత్ వేణుమాధవ్ ప్రణయ్ ప్రతాప్ అజయ్ నవీన్ పవన్ గంగాధర్ మాజీ పద్మశాలి సంఘ అధ్యక్షుడు వీరబత్తిని శ్రీనివాస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా...

# అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు

(మొదటి పేజీ తరువాయి...)

మాత్రమే ఇచ్చారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని, ఇంత మంది అర్హులు అయితే అంతమందికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. కొత్తగా కుటుంబ సభ్యులను కూడా రేషన్ కార్డులలో చేరుస్తామని అన్నారు. ఈనెల 26 నుండి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు. తినడానికి యోగ్యం లేని బియ్యాన్ని ఇవ్వడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అందువల్ల రేషన్ బియ్యం పంపిణీలో విప్లవాత్మక మార్పును తీసుకొస్తున్నామని తెలిపారు. వచ్చే నెల నుండి రేషన్ కార్డు ద్వారా 6 కిలోల సన్నబియ్యాన్ని అందజేస్తామని వివరించారు. రూ. 22,500 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. మొదటగా ఇంటి స్థలం ఉండి ఇండ్లు లేనివారికి ఈ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్లు మంజూరు చేయబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మధ్యలో వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీరు వాడకుండానే రాష్ట్రవ్యాప్తంగా ఈ వానాకాలంలో 66.7 లక్షల ఎకరాల్లో 155 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు. ఎటువంటి కటింగు, కోత లేకుండా పౌరసరఫరాల శాఖ ద్వారా విజయవంతంగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని వివరించారు. దొడ్డు వడ్లు విక్రయించిన రైతులకు మూడు రోజుల్లోనే ధాన్యం సొమ్ము చెల్లించామని తెలిపారు. సన్న వడ్లకు మరో రూ. 500 బోనస్ అందజేశామని వివరించారు. ఏడాది కాలంలో 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. 22 వేల 500 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రొండ్లవాగు, పత్తిపాక, పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. నీటి లభ్యత ఉన్న ఏ సాగునీటి పథకాన్ని అయినా ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేస్తామని వివరించారు. పథకాల అమలుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశం లో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీలు టీ.జీవన్ రెడ్డి, టీ.భాను ప్రసాదరావు, ఎల్.రమణ ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గంగుల కమలాకర్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, పాడి కౌశిక్ రెడ్డి, విజయ రమణారావు, మక్కాన్ సింగ్, సంజయ్ కుమార్, కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్, పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, అరుణ శ్రీ, అఖిల్ మహజన్, లక్ష్మీ కిరణ్, అబ్దుల్ అజీజ్, భీమా నాయక్, వేణు, బి.ఎస్.లత పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖల ఆధ్వర్యంలో

# సంక్రాంతి ఉత్సవం, వివేకానంద జయంతి శాఖల వార్షికోత్సవాలు



**రాయికల్, జనవరి 12, ప్రజాజ్యోతి:**

సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయంగా ప్రతీ హిందువు త్రికరణ శుద్ధిగా పని చేయాలని జిల్లా ధర్మజాగరణ ప్రముఖ్ వేముల రాంరెడ్డి జీ, జిల్లా గోసేవ ప్రముఖ్ భీరెల్లి సంతోష్ జీ అన్నారు. రాయికల్ రామాజీపేట్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖల ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి ఉత్సవం, వివేకానంద జయంతి, శాఖల వార్షికోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రధాన వ్యక్తులు గా పాల్గొని మార్గదర్శనం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇ. ఆర్.ఎస్.ఎస్. సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయంగా, నిత్య శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. వేద, పురాణ, ఇతిహాసాలలో, సనాతన ధర్మ సంస్కృతి లో ఎక్కడా కూడా కుల ప్రస్తావన, వివక్ష లేదని వీటన్నింటిలో ఆచరణాత్మకమైన సామాజిక సమరసత ఇమిడి వుందని అన్నారు. హిందువుల అనైక్యత వలన వేల సంవత్సరాలు విదేశీయులు పరిపాలించారని, ప్రస్తుత వర్తమానంలో హిందులందరు కులాలకు, రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా వుండి సనాతన ధర్మ పరిరక్షణకై పని చేయాలని లేనిచో కుహనా లౌకిక వాదులు తమ స్వార్థం కోసం హిందువుల మనుగడే కే ప్రమాదం సంభవింపజేసే ప్రమాదం వుందని అన్నారు. ప్రపంచంలోనే లోకా సమస్తా సుఖినోభవంతు, సర్వే జనా సుఖినోభవంతు అని ఆచరించే ఏకైక ధర్మం సనాతన ధర్మమని అన్నారు. విదేశీయులు, విధర్మీయులు మన సంస్కృతి ని కొంతవరకు విచ్ఛిన్నం చేసారని, ప్రస్థుతం కులాలు, మూఢాచారాల పేరుతో విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయని అన్నారు. దశాబ్దాల క్రితం ప్రపంచం ముందర భారతదేశం మోకరిల్లే పరిస్థితులు ఉండేటివని ప్రస్తుతం భారతదేశం ముందర ప్రపంచ దేశాలు మోకరిల్లే పరిస్థితులు వచ్చాయని దీనంతటికి కారణం భారతదేశం అత్యంత శక్తివంతమైన దేశంగా తయారు కావడంతో నేనని అన్నారు. సంఘే శక్తి కలౌ యుగే అన్నట్లుగా సంఘటితంగా కలిసి ఉండకుంటే రాబోయే రోజుల్లో హిందువుల మనుగడకు, ఉనికికే ప్రమాదమని, మనమెంత సంపాదించినా, ఆస్తి అంతస్తులున్నా అవి మనల్ని కాపాడలేవని కులాలకు, రాజకీయాలకు అతీతంగా ఉండగలిగే మన ఐక్యతే మనల్ని కాపాడుతుందని అన్నారు. సంక్రాంతి అంటే మార్పు అని దీని స్ఫూర్తితో మనలో మంచి మార్పురావాలని అన్నారు, వివేకానంద జయంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో ఆశయ సాధనలతో సంఘం సనాతన ధర్మంలో పేర్కొన్నవాటి ఆధారంగా భారతదేశం విశ్వాసులు స్థానం అధిరోహించడానికి పని చేస్తుందని వారు అన్నారు. వార్షికోత్సవం సందర్భంగా స్వయం సేవకులతో రాయికల్ లో ఖండ బౌద్ధిక్ ప్రముఖ్ జితేందర్ రెడ్డి, రామాజీపేట్ లో ఖండ సంపర్క్ ప్రముఖ్ పందిరి లక్ష్మీ నర్సయ్య లు శారీరక ప్రయోగాలు చేపించారు. ప్రార్థన అనంతరం సంక్రాంతి ప్రత్యేక మిఠాయి బెల్లం నువ్వుల ముద్దలను ప్రసాదంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, కుర్మ మల్లారెడ్డి, తోపారపు రవీందర్, కుర్ర శ్రీనివాస్, చెంగలి మహేష్, గన్నవరం గంగాధర్, రాజేశం, సామల్ల సతీష్, వీరబత్తిని శంకర్, పటేల్ రాము, కంటె భూమేష్, ఇద్దం గంగారెడ్డి, సూర సాయి స్వయం సేవకులు పాల్గొన్నారు.

# హానికరమైన 'కోనో కార్పస్' చెట్లను వెంటనే తొలగించండి

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దయాల ఓంప్రసాద్ డిమాండ్





**కరీంనగర్ టౌన్, జనవరి 12, (ప్రజాజ్యోతి)**

నగరంలో రోడ్ డివైడర్ మధ్యన నాటిన 'కోనోకార్పస్' చెట్లను వెంటనే తొలగించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారులు, న్యాయవాది, సైకాలజిస్ట్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దయాల ఓం ప్రసాద్ అధికారులను డిమాండ్ చేశారు. చూడడానికి అందంగా కనిపించే ఈ కోనో కార్పస్ (డెవిల్ ట్రీ) చెట్ల వల్ల ప్రజలకు శ్వాస కోస, ఆస్తమా సమస్యలు ఎదురవుతాయని, పర్యావరనానికి కూడా ముప్పు కలిగించే ఈ చెట్లపై పక్షులు కూడా వాలవని ఓం ప్రసాద్ అన్నారు. సాధారణంగా పచ్చగా, ఏపుగా పెరుగుతాయని, ఈచెట్లు చూడటానికి అందంగా కనిపిస్తున్నా అవి చాలా డేంజర్ అని అన్నారు. ఈచెట్లను నర్సరీ ల్లో, రోడ్డు డివైడర్ల మధ్యలో కూడా పెంచుతుంటారని, ఈ మొక్కను నాటిన కొన్ని వారాల్లోనే ఏపుగా పెరుగుతుందని, ఈ చెట్ల వేర్లు భూగర్భంలోకి ఏకంగా 80 మీటర్ల లోతులోకి వెళ్లి నీళ్లు తాగేస్తుందని, తద్వారా భూగర్భ జ లాలు అడుగంటి పోతాయని అన్నారు. గతంలో విశాఖపట్నంలో ఈ చెట్ల వల్ల ఆరోగ్యపరంగా సమస్యలు వస్తాయని స్థానికులు ఫిర్యాదు కూడా చేశారని, కాకినాడలో కూడా ఈ చెట్లను తొలగించాలని ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశించారని ఈ సందర్భంగా ఓం ప్రసాద్ గుర్తు చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఈ విషపూరితమైన చెట్లను వెంటనే తొలగించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సంబంధిత అధికారులను ఓం ప్రసాద్ కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 27యేళ్ల తరువాత ఒకే వేదికపై కలయిక

**సైదాపూర్ మండలం, ప్రజా జ్యోతి, జనవరి 12**



ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర చాలా కీలకం, ఆటపాటలు, చిలిపి చేష్టలు, కష్టం, సుఖం ఇలా ఏదైనా కానీ మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేది ఒక స్నేహం మాత్రమే. ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు 40మంది విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. రెండున్నర దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు, ఎక్కడెక్కడో స్థిర పడిన కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. అనంతరం గురువులను శాలువాలు, మెమొంట్ లతో సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గురువులు విడపు శ్రీనివాస్, వేణుగోపాల్, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, రవిందర్, సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి, పూర్వ విద్యార్థులు మొలుగూరి తిరుపతి, దొరికేన కిషన్, నారగోని స్వామి, వర్నే చోక్కరావు, రమాదేవి, మల్లేశ్వరి, స్వరూప, కవిత, సరిత, పద్మ, గట్టయ్య, రమేష్, మల్లారెడ్డి, రాజిరెడ్డి, రవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత కీర్తిని ప్రపంచానికి తెలియజేసిన యువస్ఫూర్తి వివేకానంద



**చొప్పదండి, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏబీవీపీ స్టూడెంట్ ఫర్ సేవ రాష్ట్ర కోకన్వీనర్ సందనవేని ఓమేష్ మాట్లాడుతూ ప్రపంచ మహాసభలో వివేకానందుడు చేసిన ప్రసంగం చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. ఆయన ప్రసంగంతో విశ్వమంతా భారత కీర్తి వ్యాప్తి చెందినదని, అప్పటి నుండి ఇప్పటివరకు యావత్ జాతి గర్వంగా తలెత్తుకునేలా చేసిన ఘనత వివేకనందకు దక్కిందని చెప్పారు. 19వ శతాబ్దపు భారతీయ తత్వవేత్త, ఆధ్యాత్మిక నాయకుడు, గొప్ప ఆలోచనాపరుడు, వక్త, కవి, యువతకు మార్గనిర్దేశకుడని కొనియాడారు. ప్రపంచ పునరుత్పాదకతకు యువతను చోదకశక్తిగా ఆయన భావించారని తెలిపారు.. యువతలో నిక్షిప్తమై ఉన్న నిగూఢమైన శక్తిని ఉదాత్తమైన ఆదర్శాల వైపు మళ్లించడం ద్వారా సమాజంలో గొప్ప పరివర్తన తీసుకురావచ్చని నమ్మిన దేశభక్తుడని వివరించారు. వ్యక్తిత్వ నిర్మాణం, నైతిక సమగ్రత, బలమైన ఆత్మవిశ్వాసం వంటివి యువత అభివృద్ధికి అవసరమనే విషయాన్ని బలంగా ప్రచారం చేసిన దార్శనికుడన్నారు. ఆధునిక విద్య, ఆధ్యాత్మిక జ్ఞానాల చక్కటి సమ్మేళనాన్ని పెంపొందించు కోవాలని యువతను ప్రోత్సహించారని అభిప్రాయపడ్డారు. విద్యావ్యవస్థ జ్ఞానాన్ని అందించడంతోపాటూ సామాజిక బాధ్యతనూ, స్వావలంబననూ పెంపొందించాలని వాదించిన ధీశాలిగా అభివర్ణించారు. వివేకానందను ఆదర్శంగా తీసుకొని దేశంకోసం పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ ఫ్ డి కన్వీనర్ మునగంటి రాజు, టౌన్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మునిగంటి వెంకటేష్, టౌన్ వైస్ ప్రసిడెంట్ పిట్టల శ్రీను, మణికంఠ, శేఖర్, కైఫ్, సాయి, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**చొప్పదండి, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షులు దండె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి సాంబయ్య విచ్చేసి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేషారు. స్వామి వివేకానంద చెప్పిన మాటలు అందరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లు నలుమాచు రామక్రిష్ణ, మాదూరి శ్రీనివాస్, కొత్తూరి మహేష్, కొట్టె అశోక్, క్లబ్ కార్యదర్శి వలుస లక్ష్మణ్, కోశాధికారి మంచాల మోహన్, కస్తూరి వెంకటేష్, దూస రాము, గుండ్ల శంకర్, మామిడాల నిరంజన్, సామల రమేష్, గోవులకొండ ప్రదీప్, అంజిబాబు, తెలుకుంట సత్యం పాల్గొన్నారు.



# కౌన్సిలర్ కొట్టే అశోక్ జన్మదిన వేడుకలు



**చొప్పదండి, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో మున్సిపల్ కౌన్సిలర్ కొట్టె అశోక్ జన్మదిన వేడుకలను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, నాయకులు గన్ను సంతోష్‌రెడ్డి, ఎం డి రజాక్, బొడిగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్నకొండ జడ్పీహెచ్ఎస్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చొప్పదండి, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము ఆదివారం ఘనంగా నిర్వహించారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాళ్ళు చిన్ననాటి మధుర స్మృతులను, ప్రస్తుతము వారి జీవితాల గురించి పంచుకున్నారు. చాలామంది బ్యాంకు మేనేజర్లు, ఉపాధ్యాయులు, బిజినెస్‌లు చేస్తున్నారని ఒకరికొకరు తెలియచేసుకున్నారు. కార్యక్రమంలో అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఈ కార్యక్రమానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ జీవితమంటే ఎత్తు పల్లాలు ఉంటాయని అన్ని సవాల్గా తీసుకుని ఎదుర్కోవాలని తెలియజేశారు. అప్పటి ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి, శ్రీవాణి, కరుణాకర్ రెడ్డి అప్పటి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 162 వ జయంతి

**కొడకండ్ల / జనగామ, జనవరి 12 (ప్రజాజ్యోతి):**

స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా ఆదివారం భారతీయ జనతా పార్టీ కొడకండ్ల మండల శాఖ అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న మాట్లాడుతూ స్వామి వివేకానంద ఓ యువతా మేలుకో అంటూ కోట్లాది భారతీయులకు స్ఫూర్తిప్రదాత అయ్యాడని అన్నారు. ఆయన 39 ఏళ్లే జీవించినా భారతజాతికి శాశ్వతమార్గదర్శిగా నిలిచాడని అన్నారు. హైందవ సంస్కృతిని, భారతదేశ ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రపంచ నలుచెరగులా చాటి విశ్వగురువు అయ్యాడని అన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిద్దామని ఆయన జన్మదినం సందర్భంగా ఈ రోజును భారత దేశంలో జాతీయ యువజన దినోత్సవం గా నిర్వహించుకుంటామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముంజల శ్రీనివాస్, పోలింగ్ బూత్ అధ్యక్షుడు ఉప్పల మహేష్, బోయిని రామకృష్ణ, ఉపేందర్, బోయిన మహేష్, మసురం ఉపేందర్, కమలాకర్, విశ్వాస్ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



## గురుకుల ప్రవేశాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**చొప్పదండి, జనవరి 12, (ప్రజా జ్యోతి ):**

సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాలలో ప్రవేశాలను కోరుతూ గురుకుల సొసైటీ రూపొందించిన వాల్ పోస్టర్ ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలలో, రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో ప్రవేశాల కోసం అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలను బలోపేతం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం గురుకులాలను నిర్లక్ష్యం చేసిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని అర్హతకలిగిన విద్యార్థులు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఐదవ తరగతిలో 80సీట్లు ఉంటాయని, ఆరు నుండి తొమ్మిది తరగతుల వరకు ఖాళీలను భర్తీ చేస్తారని అన్నారు. మీసేవ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్ స్వాతి, సైనిక్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కాళహస్తి, గురుకుల సిబ్బంది శ్రావణి పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుక



**కొడకండ్ల / జనగామ, జనవరి 12 (ప్రజాజ్యోతి ):**

ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, వయనాడు ఎంపీ ప్రియాంక గాంధీ వాద్ర జన్మదినం సందర్భంగా ఎన్ఎస్ యుఐ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు దేశగాని హరగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో కొడకండ్ల మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరగోపాల్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో గతంలో అనేకసార్లు పార్లమెంటుకు రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యే అవకాశాలు వచ్చినా, వాటన్నిటిని కాదని ప్రజాక్షేత్రంలో పోటీ చేసి గెలిచి నిలిచిన వారు మాలాంటి యువతకు ఎంతో ఆదర్శనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, ఎన్ఎస్ యుఐ కొడకండ్ల మండల అధ్యక్షుడు కోల నరేష్ గౌడ్, కొడకండ్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్, ఏఎంసి డైరెక్టర్ బత్తుల వెంకన్న, ఎన్ఎస్ యుఐ నాయకులు యాకేష్ నాయక్, శ్రీవరున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపురం ఉప్పలయ్య, గొల్లపల్లి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కరీంనగర్ సౌత్ జోన్ అధ్యక్షురాలుగా బండారి గాయత్రీ దేవి

**కరీంనగర్ బ్యూరో, జనవరి 12, (ప్రజాజ్యోతి )**



కరీంనగర్ పట్టణ సౌత్ జోన్ బిజెపి అధ్యక్షురాలు గా బండారి గాయత్రీ దేవిని నియమిస్తూ కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి సంకినేని వెంకటేశ్వరరావు నియామకపు ప్రకటన విడుదల చేశారు. బండారి గాయత్రీ దేవి మాట్లాడుతూ నా పై నమ్మకం తో కరీంనగర్ పట్టణ సౌత్ జోన్ అధ్యక్షురాలుగా బాధ్యత అప్పగించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కి, త్రిసభ్య కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు బాస సత్యనారాయణ కి, కోమల ఆంజనేయులుకి, ఓదెలు కి, నియమకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా బాధ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ పట్టణ సౌత్ జోన్ లో బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేయడానికి, పార్టీ అభివృద్ధి కోసం తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని గాయత్రి దేవి ఈ సందర్భంగా తెలిపారు.

# మాటలు కాదు ఆచరణలో చూపాలి...

**కరీంనగర్ బ్యూరో, జనవరి 12, (ప్రజాజ్యోతి )**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన దేశానికి ఒక దిక్సూచి లా పనిచేసే సామాజిక న్యాయ సాధనలో ఒక గొప్ప సాధనంగా మారుతుందని అందరూ భావిస్తున్నారు. అయితే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపుతోందా లేదా మాటల వరకే పరిమితం చేస్తుందా? అనే అనుమానం బుద్ధిజీవుల ఆలోచనలో వ్యక్తం అవుతోంది. ఎందుకంటే రాబోయే టీచర్ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో అటు వరంగల్, నల్గొండ, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఇటు కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అందరి విషయంలోను కూడా అన్ని పార్టీల నుండి ఆధిపత్య కులానికి చెందినటువంటి వారి పేర్లు ప్రముఖంగా వినపడుతున్నాయి. ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక విషయంలోనూ కాంగ్రెస్ పార్టీ అదే తప్పును చేస్తుందా ? అని పట్టభద్రులు మేధావులు ఆసక్తిగా చూస్తున్నారు. విద్యను కార్పొరేటీకరించి పేదవారికి దూరం చేసిన వ్యాపారవేత్తలు లేదా ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడిపోయి రాజకీయ పునరావసం కోసం చూసే ఫక్తు రాజకీయ నాయకులు పేర్లతో పాటు విద్యావేత్త గత 18 సంవత్సరాలుగా ఇటు నిరుద్యోగుల పక్షాన మరియు ఒక ఉద్యోగిగా గత 16 సంవత్సరాలుగా ఉద్యోగుల పక్షాన అనేక కార్యక్రమాలు మరియు పోరాటాలు చేసిన నికార్సైన బీసీ బిడ్డ, తన మిగిలిన 19 సంవత్సరాల ఉద్యోగ జీవితాన్ని పట్టభద్రుల కోసం, మెరుగైన విద్యావ్యవస్థ కోసం తృణప్రాయంగా త్యాగం చేసిన సామాజిక కార్యకర్త ప్రసన్న హరికృష్ణ పేరును కాంగ్రెస్ అధిష్టానం పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది ముఖ్యమంత్రి ఆలోచన విధానంతో మేమెంతో మాకంతఅనే నినాదంతో ఎన్నో ఏళ్ల నుంచి అన్యాయానికి గురవుతున్న బీసీ బిడ్డలు ఏకమవుతున్న ఈ సందర్భంలో గత ఆరు నెలలుగా ఉమ్మడి నాలుగు జిల్లాలలోని పట్టభద్రులను, ఉద్యోగులను కలుస్తూ వారి సమస్యలను వింటూ వాటికి ప్రత్యామ్నాయ, పరిష్కార మార్గాలను వెతుకుతూ వారితో మమేకమై ఇప్పటికే వారి మనసులను గెలుచుకున్న ఒక బీసీ బిడ్డగా మాత్రమే కాకుండా ఒక విద్యావేత్తగా పట్టభద్రుల సమాజం ప్రసన్న హరికృష్ణ ను గుర్తిస్తుంది. కాంగ్రెస్ పార్టీ హయాంలో విద్య హక్కు చట్టం, బ్యాంకుల జాతీయకరణ, సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి ఎన్నో అంశాలు కాంగ్రెస్ పార్టీని పేద మరియు బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా మార్చింది. ఈ నేపథ్యంలో ఒక బీసీ విద్యావేత్త అయిన ప్రసన్న హరికృష్ణకు పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి ఆదర్శాలలో మాత్రమే కాదు ఆచరణలో కూడా సామాజిక న్యాయాన్ని పాటిస్తామని, సేవా భావం కలిగిన యువకులను రాజకీయాలలోకి ఆహ్వానిస్తామనే బలమైన సందేశాన్ని ఇవ్వవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ భుజస్కందాల పైన ఉంది.

## నేటి యువత కు స్వామి వివేకనంద మార్గదర్శి

**బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి**



**ఇల్లందకుంట, జనవరి 12, ( ప్రజాజ్యోతి ):**

ఇల్లందకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ.. స్వామి వివేకానంద చిన్నతనము నుండే ఎంతో చురుకుగా ఉంటూ ప్రతి విషయమును విశ్లేషణాత్మకంగా, తర్కబద్ధంగా ఆలోచించేవాడని నేటి యువత కు స్వామి వివేకనంద మార్గదర్శి అన్నారు.. స్వామి వివేకానంద యువతకు మార్గదర్శనం చేస్తూ అనేక రచనలను ప్రసంగాలను చేయడం వలన ఆయన జన్మదినాన్ని యువజన దినోత్సవం గా జరపడం జరుగుతుందని అన్నారు... ఈ కార్యక్రమంలో కంకణాల సురేందర్ రెడ్డి, తాళ్ల లావణ్య, నల్ల లింగారెడ్డి, అబ్బీడి తిరుపతి, కొక్కుల దేవేందర్, తాళ్ల పాపిరెడ్డి, తిప్పారపు విజయ్, చిట్ల శ్రీనివాస్, పలకల కిషన్ రెడ్డి, తోకల సతీష్, చిట్ల తిరుపతి, ముకుంద రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్ జరిగిన వారిని పరిశీలించిన వైద్యులు

**హుజురాబాద్, జనవరి 12, ప్రజాజ్యోతి:**

ఇటీవల జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ డివిజన్ లోని పలు గ్రామాలలో ప్రజలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. కంటి ఆపరేషన్లు చేసుకున్న వ్యక్తులను ఆదివారం శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు గ్రామాలు తిరిగి ఆపరేషన్ చేయించుకున్న వారిని పరిశీలించారు. హుజురాబాద్ మండలంలోని రాంపూర్, కాట్రపల్లి, పెద్ద పాపయ్యపల్లి, కందుగుల, రంగాపూర్ గ్రామాలతో పాటు మెట్టుపల్లి, ఎరుకల గూడెం గ్రామాలలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న 400 మంది ఇండ్లకు వెళ్లి ఆపరేషన్ చేయించుకున్న తర్వాత వారి పరిస్థితుల గురించి పరీక్షించారు. ఆపరేషన్ చేయించుకున్న తర్వాత చూపు ఎలా ఉంది ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని హైదరాబాదు శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరిత, ఇమ్మడి దయాకర్ తదితరులు ఉన్నారు.




## వాసవి శాతవాహన క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**కరీంనగర్ బ్యూరో, జనవరి 12, (ప్రజాజ్యోతి )**

ఆదివారం స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో వాసవి శాతవాహన క్లబ్ అధ్యక్షులు ఎలగందుల మునిందర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్, వైశ్య సేవాకేంద్రం అధ్యక్షులు చిదుర సురేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీల్లో 70 మంది మహిళలు పాల్గొన్నగా ప్రథమ బహుమతి బంగారు ఉంగరం(పోల స్ఫూర్తి)ద్వితీయ, తృతీయ బహుమతులు 2 వెండి కుంకుమ భరినిలు (ఎస్.సరిత, కె.లహరి)10 కన్సోలేషన్ బహుమతులు అందజేసినట్లు తెలిపారు, ఈ బహుమతులు హరిహర జ్యూవెల్లర్స్ అధినేత చిట్టుమల్ల శ్రీనివాస్ స్పాన్సర్ చేయగా కన్సోలేషన్ బహుమతులు వర్ష జ్యూవెల్లర్స్ అధినేత ఎలగందుల వీరేశం స్పాన్సర్ చేశారన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా చకిలం స్వప్న, మునిపల్లి ఫణిత, డా:ఎలగందుల సౌమ్య, రాచమల్ల గాయత్రి పాల్గొన్నారు. జిల్లా ఆర్య వైశ్య సంఘం కోశాధికారి:పడకంటి శ్రీనివాస్, జిల్లా యువజన సంఘం:జిడిగే సాయి కృష్ణ. వైశ్య సేవాకేంద్రం కోశాధికారి:ముస్త్యాల రమేశ్, డైరెక్టర్స్:రామిడి శ్రీధర్, తాటిపెల్లి సుభాష్, మీడియా కన్వీనర్ చిట్టిమల్ల మహేందర్, వాసవి దేవాలయం ప్రధాన కార్యదర్శి:కాచం రాజేశ్వర్, కోశాధికారి:బొల్లం శ్రీనివాస్ ,సంకష్ట కన్వీనర్:రాచమల్ల భద్రయ్య. కిసాన్ నగర్ అభ్యుదయ సంఘం అధ్యక్షులు డా:దొంతుల మనోహర్. వాసవి క్లబ్ శాతవాహన ప్రధాన కార్యదర్శి వొల్లాల సత్యనారాయణ, వాసవి క్లబ్ బాద్యులు. కైలాస నవీన్, సముద్రాల అంజనీప్రసాద్ పాల్గొన్నారు.



## లక్ష్మక్కపల్లి మాజీ సర్పంచ్ లాలూ నాయక్ కన్నుమూత



**కొడకండ్ల / జనగామ, జనవరి 12 (ప్రజాజ్యోతి ):** మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వాంకుడోతు లాలూ నాయక్ (85) అనారోగ్యం తో ఆదివారం కన్నుమూశారు. లాలూ నాయక్ లక్ష్మక్కపల్లి గ్రామానికి 1982 నుండి 1996 వరకు 15 సంవత్సరాలు సర్పంచ్ గా పని చేశారు. లాలూ నాయక్ కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా కూడా పనిచేశారు లాలూ నాయక్ స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కుందూరు మధుసూదన్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉండేవారు. లాలూ నాయక్ మృతి చెందడం పట్ల కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి ఆయనతో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని ఆయనకు నివాళులు అర్పించారు.

## మందకృష్ణను కలిసిన మరిమడ్ల గ్రామస్తులు



**కోనరావు పేట జనవరి 12 (ప్రజాజ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావు పేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన ప్రముఖ కవి గాయకులు మాట్ల తిరుపతి ఆధ్వర్యంలో గ్రామస్తులు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈనెల 24న జరిగే వెయ్యి గొంతులు, లక్ష డప్పులు సభకు మందకృష్ణను ఆహ్వానించామని అన్నారు. అట్టి సభను విజయవంతం చేయడం కోసం పలు సూచనలను సలహాలను పొందామని వారు తెలిపారు. ఫిబ్రవరి ఏడవ తేదీన హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతులు బహిరంగ సభకు గ్రామ గ్రామాల నుండి ప్రజాసంఘాలను ప్రజలను ఏకం చేస్తూ పెద్ద ఎత్తున తరలి వెళ్తామని వారు తెలిపారు. వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి మద్దతు తెలిపిన ప్రముఖ కవి గాయకులు విమలక్క మిట్టపల్లి సురేందర్ మాట్ల తిరుపతి నల్లగొండ గద్దర్ పాటమ్మతోనే రాంబాబు, తదితర కళాకారులకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాట్ల అశోక్, తిరుపతి శంకర్, కొమ్ము భీమా శంకర్, ఉల్లెందుల మధుకర్, కుమ్మరి వేణు, దీపు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

**కోనరావు పేట 12 (ప్రజాజ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను లంబడిలా ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోతు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని భారతదేశంలో జాతీయ యువజన దినోత్సవంగా జరుపుతారని అన్నారు. స్వామి వివేకానంద యువతకు మార్గదర్శకుడిగా, స్ఫూర్తిదాయకంగా నిలిచిన మహానుభావుడు అని, ఆయన భావజాలం, సిద్ధాంతాలు, ఉపన్యాసాలు యువతలో ఎంతగానో ఉత్తేజాన్ని నింపుతాయని అన్నారు. వివేకానందుడు 40 సంవత్సరాలే బ్రతికిన కొన్ని వేల సంవత్సరాలుకు కావలసిన జ్ఞానాన్ని మానవులకు అందించారని అన్నారు. యువతలో ఉన్న శక్తితో ప్రపంచంలో దేనినైనా సాధించవచ్చునని ఆయన చెప్పిన సూక్తులతో యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మోహన్ నాయక్ మీడియా ఇన్చార్జ్ రాజు నాయక్, నాయకులు శ్రీకాంత్ నాయక్, గంగాధర్ నాయక్, ప్రకాష్ నాయక్, షఫీ, సాయికుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు శారీరక దృఢత్వాన్ని ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, జనవరి 12, (ప్రజాజ్యోతి ):** క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో ఆదివారం జిల్లా సాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... గెలుపు ఓటములను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకొని రాణించాలన్నారు. క్రీడలతో పాటు చదువు ముఖ్యమని క్రీడాకారులకు సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. క్రీడాకారులు జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారులను కోరారు. వీణవంక వర్సెస్ రెడ్డిపల్లి మ్యాచ్ను తాసివేసి ప్రారంభించారు. ఆయనతోపాటు వీణవంక మాజీ ఎంపీపీ మూసి పట్ల రేణుక –తిరుపతి రెడ్డి మాజీ సర్పంచ్ నీల కుమార్, వీణవంక పట్టణ అధ్యక్షుడు మహేష్ గౌడ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహాలు

### ట్రస్ట్ చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, జనవరి 12, (ప్రజాజ్యోతి ):** అన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా సామూహిక వివాహాలు ఫిబ్రవరి 16న ఇల్లందకుంట శ్రీ సీతారమచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని ట్రస్ట్ చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్న చారిటబుల్ ట్రస్ట్ కు సంబంధించిన వాల్ పోస్టర్ ని కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా పత్తి కృష్ణారెడ్డి మాట్లాడుతూ...కళ్యాణం కోసం హాజరయ్యే నూతన వధూవరులు ఫిబ్రవరి 10 లోపు 9849579135, 9177629747 ఫోన్ ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.. నమోదైన నూతన వధూవరులకు పుస్తె మట్టలు, పట్టు వస్త్రాలు వివాహానికి హాజరైన బంధుమిత్రులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు.. దీనితోపాటు నియోజకవర్గంలో రెండు అంబులెన్స్ సర్వీసులతో పాటు పెద్ద గ్రామపంచాయతీ ఉన్న గ్రామాలకు ఫ్రీజర్ బాక్స్ లు భవిష్యత్తులో ట్రస్ట్ ద్వారా అందజేస్తానని తెలిపారు.. కొండపాక గౌడ సంఘం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బోరు కి ఆదివారం బోరు మోటర్ ని అందజేశారు.. ఈ కార్యక్రమంలో పత్తి సమ్మిరెడ్డి, పత్తి కొండల్ రెడ్డి, పత్తి సదశివరెడ్డి, పత్తి దేవేధర్ రేడ్డి, మేకల శ్యామసుందర్ రెడ్డి, మహంకాల ప్రశాంత్ రెడ్డి, పత్తి మధు బాబు, పత్తి అనిత, పత్తి శివాని, గుండ శ్రీధర్, చింతలపానీ రాజిరెడ్డి పాల్గొన్నారు.

## నవ భారత స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద




**జమ్మికుంట, జనవరి 12, (ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 162 స్వామి వివేకానంద జయంతిని ఘనంగా న్నినిర్వహించారు..వివేకానంద విగ్రహానికి పులా మాల వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ వివేకానందుడు భారతీయకు నిలువెత్తు నిదర్శనం అని,ప్రపంచ దేశాలకు భారత ఖ్యాతినీ విస్తరింపచేసిన మహాభావుడు అన్నారు.భారతీయ విలువలను,సాంస్కృతిక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన కర్మయోగి అని,వివేకాకానందుని ఆశయాలకు అనుగుణంగా మనం అందరం కూడా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని, అదేవిధంగా వివేకానంద స్ఫూర్తి యువతకు,విద్యార్థులకు ఆదర్శం అన్నారు.ఈ దేశం భవిత యువతగా మన మీదనే ఆధారపడి ఉందన్నారు. ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి విదేశీ భావజాల శక్తులు పనిచేస్తున్నాయని, కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతాల పేరుతో విభజన రేఖలు గీయడానికి ప్రయత్నిస్తున్న శక్తులు కళాశాల క్యాంపస్ లను, యూనివర్సిటీలను వేదికగా చేసుకుంటున్నాయని వాటిని తరిమికొట్టే భాధ్యత ఈ దేశ పౌరులుగా మన మీద ఉండాలన్నారు. ఆర్థికంగా, శాస్త్ర సాంకేతిక రంగాల్లో, ప్రపంచంలో అతి వేగంగా అభివృద్ధి వైపు మన దేశం దూసుకెళ్తున్న ఈ తరుణంలో యువత మంచి మానవ వనరులుగా తయారయ్యి దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావాలన్నారు. విశ్వగురుగా భారత్ ఆవిర్భవించాలన్న, వికాసిత్ భారత్ గా భారత్ ఆవిర్భవించాలన్న ముందుగా యువత ఈ దేశ పట్ల ప్రేమ, భక్తి కలిగి ఉంటేనే సాధ్యమవుతుందని అన్నారు. మహనీయుల ఆశయాలను పునికి పుచ్చుకొని నిరంతరం దేశ సంరక్షణ కోసం మనందరం కూడా పనిచేయాలని కోరారు... ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అరిఫ్, నగర ఉపాధ్యక్షులు బిట్టు, యశ్వంత్, సాంబరాజు, సిద్ధు, గౌతమ్, అజయ్, భార్గవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యం పి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

### మండల అధ్యక్షుడు పెద్ది కుమార్

**జమ్మికుంట, జనవరి 12, (ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఏ ఇ సి సి అగ్ర నాయకురాలు వయనాడ్ ఎం పి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, టపాకాయలు కాల్చి పండ్లు పంపిణీ చేశారు.. 2004 నుంచి పార్టీలో స్టార్ క్యాంపెయినర్ గా ప్రతీ రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి కార్యకర్తల చైతన్యానికి స్ఫూర్తిని అందిస్తూ పార్టీలో నూతన ఒరవడిని సృష్టించిన ఘనత ప్రియాంక గాంధీ దని కొనియాడారు.. ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గారి రూపంలో ఉన్న ప్రియాంక గాంధీ గారు, ఇందిరమ్మ సేవలను, ఇందిరమ్మ ఆలోచనలను కీలకంగా వ్యవహరిస్తున్నారని, ప్రతీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని చెప్పారు. పార్లమెంటులో సైతం ప్రవేశించిన ప్రియాంక అన్న చెల్లెల జోడీ ప్రత్యర్థ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు ఇద్దరి నాయకత్వం బలంగా ఉందని, దేశానికి నెహ్రూ, గాంధీ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ వారసులుగా వారి నాయకత్వంతో పార్టీకి తిరుగు లేదని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అన్నం ప్రవీణ్, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, ఎక్కటి సంజీవరెడ్డి, కళ్లెం సత్యనారాయణ రెడ్డి, గూడెపు ఓదెలు, గంగారపు మహేష్, గోడిశాల పరమేష్, గోలి కిరణ్, మారపల్లి వేణు, మూడెత్తుల మల్లేష్, పెద్ది శివ, గుండారపు సాయి, భోగం సాయి, రావుల రాజబాబు, గురుకుల స్వామి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, రమేష్, మానస, ఎండి లాల్ మహమ్మద్, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాజ్యోతి కథనానికి స్పందన లభించింది

– తార్ రోడ్డు పనులు ప్రారంభించిన అధికారులు


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
09 Jan 2025 - Page 10
ఛీ.... ఛీ... ఇదేమి రోడ్డు
– దుమ్మేత్తి పోస్తున్న మొగిలిపేట రోడ్డు



**మల్లాపూర్ డిసెంబర్ 12,ప్రజాజ్యోతి:**
ప్రజాజ్యోతి దినపత్రికలో బుధవారం చీ...చీ..ఇదేమి రోడ్డు దుమ్మెత్తి పోస్తున్న మోగిలిపేట రోడ్డు అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆర్ అండ్ బి అధికారుల స్పందన లభించింది. ఆదివారం మల్లాపూర్ మండలం మోగిలిపేట గ్రామంలో తార్ రోడ్డు నిర్మాణానికి అధికారులు పనులను ప్రారంభించారు. తార్ రోడ్డు పనులను ప్రారంభించడంతో మోగిలిపేట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి, ప్రజాజ్యోతి దినపత్రికకు ప్రజలు అభినందనలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**కోరుట్ల జనవరి 12ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల పట్టణంలో మహాత్మ విద్యానికేతన్ హైస్కూల్ 2011–12 పదవతరగతి విద్యార్థిని విద్యార్థులు. ఈరోజు పట్టణ శివారులోని మామిడి తోట లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.ఇప్పటి స్మృతులను అల్లరి చేష్టలను చిలిపి గుర్తులను చేసుకున్నారు. అలాగే ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రాయికల్ మండలం, ప్రజా జ్యోతి**
జనవరి 12రాయికల్ పట్టణం లోని లక్ష్మి గార్డెన్స్ లో విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో 2003–04పదవతరగతి చదివిన విద్యార్థుల ఆదివారం 21వసంతాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి చిన్న నాటి జ్ఞాపకాలు పంచుకున్నారు. తమను ఉన్నతంగా తీర్చిదిద్దిన గురువులను సన్మానించడం జరిగింది. బాల్యం మరియు విద్యాభ్యాసం గురించి అమూల్యమైన అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసిన కొమిరెడ్డి లింగారెడ్డి



**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 12, ప్రజా జ్యోతి:**
ఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్, న్యాయవాది కొమి రెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కోసి మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో లింగ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతనానికి మరియు పేద వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పక్షాన చేసిన సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు కంబ నాగరాజు, పెద్దా పూర్ కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి నాగేశ్వర్ రెడ్డి, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగోని బాలయ్య, రైతు జిల్లా నాయకులు సుర కంటి నారాయణరెడ్డి, రాజరాజేశ్వర ఆటో కన్సల్టెంట్ చైర్మన్ కొమ్ముల వెంకటరెడ్డి, రిషిత ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ పుడుకరం ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు



**రాయికల్,జనవరి 12, ప్రజాజ్యోతి**
నేడు స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని రాయికల్ మండల్ , అల్లీపూర్ గ్రామంలో వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.క్లబ్ మిత్రులు మాట్లాడుతూ...వివేకానందుడు నాటి తరాల నుండి వస్తున్న యువతకు ఆదర్శంగా నిలిచారు..అందుకే మా అల్లీపూర్ గ్రామంలో ఉన్న స్పోర్ట్స్ క్లబ్ కి వారి పేరు పెట్టి నేటి తరానికి వారు చేసిన కృషిని తెలియజేస్తున్నాము... ఇప్పటికీ చాలా తరాల నుండి ఉన్న ఈ స్పోర్ట్స్ క్లబ్ వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ గా మార్చి ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలుస్తుంది... వారి జయంతి ని మేము ఎన్నటికీ మరవము.. వారు యువతకు చేసిన కృషి ని గౌరవిస్తూ.. నేటి తరానికి తెలియజేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది...అయితే నేడు ఈ జయంతి ఉత్సవాలలో భాగంగా స్పోర్ట్స్ క్లబ్ మిత్రులు పాల్గొని వారికి ఘనంగా నివాళులు అర్పించారు...అల్లీపూర్ స్పోర్ట్స్ క్లబ్ మిత్రులు చాలా రోజుల నుండి ఎన్నో క్రీడలకు అందుబాటులో ఉండి చాలా గ్రామాలకి స్ఫూర్తిని అందించారు.ఇలాంటి క్రీడాకారులు అల్లీపూర్ వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ వారు అన్నింటికి ముందుకు వస్తాము అని అల్లీపూర్ స్పోర్ట్స్ క్లబ్ మిత్రులు తెలియజేశారు.ఈ సందర్భంగా అల్లీపూర్ స్పోర్ట్స్ క్లబ్ మిత్రులు పాల్గొన్నారు.

## పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం యువత ఆధ్వర్యంలో
# జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**కోరుట్ల జనవరి 12ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల పట్టణ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం యువత ఆధ్వర్యంలో పద్మశాలి కళ్యాణ భవనం లో పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల పబ్లిక్ స్కూల్, గౌతమ్ హై స్కూల్, సిద్ధార్థ విద్యాలయం, లిటిల్ జీనియస్ హై స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్, సాయి జీనియస్ స్కూల్, గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేషం , సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ , మరియు న్యాయ నిర్ణేతలుగా తాటికొండ విశాల్, సంకె మహేష్ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ , యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ , కార్యనిర్వాహక అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ కార్యదర్శి జిల్లా ధనంజయ ,జిల్లా నాయకులు ముల్క ప్రసాద్ సంఘ ఉపాధ్యక్షులు కటుకం వినయ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రామచందర్,యువత ఉపాధ్యక్షులు బండి సురేష్, సహాయ కార్యదర్శి రాడం మహేందర్, కోశాధికారి రుద్ర విగ్నేష్, కార్యవర్గ సభ్యులు గాజెంగి మనీష్



కుమార్ , కటుకం శివకుమార్, బాసని రాజు, బైరి ఆనంద్, సంఘ నాయకులు రుద్ర సురేష్, గుంటుక ప్రశాంత్, మ్యాకల గంగా ప్రసాద్, జిగిజర్ల శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోరుట్ల తహశీల్దార్ ఇట్యాల కిషన్ ను పరామర్శించిన డాక్టర్ పేట భాస్కర్



**కోరుట్ల, జనవరి 12ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల తహశీల్దార్,రచయిత ఇట్యాల కిషన్ తండ్రి ఇట్యాల వెంకటయ్య ఈమధ్యనే మృతి చెందగా ఆదివారం తన స్వంత గ్రామమైన ఓదెల మండలం కనగర్తిలో జరిగిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ స్థానిక సిపిఐ నాయకులతో కలిసి పరామర్శించారు.ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ మృతి చెందిన ఇట్యాల వెంకటయ్య రైతు సంఘం నేతగా కనగర్తి ప్రాంతంలో సుపరిచితుడని తండ్రి ఆశయాలు పునుకుపుచ్చుకొని ఎదిగిన తహశీల్దార్ ఇట్యాల కిషన్ రచయిత గా రచించిన 'ధరణి కథలు' లను ఈసందర్భంగా ఆవిష్కరించడం అభినందనీయమని పేట భాస్కర్ కొనియాడారు. ఈకార్యక్రమంలో సిపిఐ దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి లక్ష్మణ్, సిపిఐ నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, రామిల్ల రాంబాబు, సాంబారి మహేష్,సాయికుమార్ పాల్గొన్నారు.



## జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**కొడిమ్యాల,జనవరి 12,(ప్రజాజ్యోతి):**



సంక్రాంతి పండుగ నేపథ్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో ప్రథమ,ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి నగదు బహుమతి,పాల్గొన్న సభ్యులకు మెమోంటోలు అందజేశారు.కార్యక్రమంలో స్థానిక ఎస్సై సందీప్,నిర్వాహకులు ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,నాయకులు నారాయణ,పులి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 162,వ జయంతి ఉత్సవాలు



**కోరుట్ల జనవరి 12 ప్రజాజ్యోతి ప్రతినిధి**

సనాతన ధర్మ పరిరక్షణ సమితి హిందూ ఐక్యవేదిక కన్వీనర్, జనసేన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వోడ్నాల రామారావు ఆధ్వర్యంలో ఆదివారం కోరుట్ల పట్టణంలో స్వామి వివేకానంద 162,వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సనాతన ధర్మ పరిరక్షణ హిందూ ఐక్యవేదిక సభ్యులు, జనసేన సైనికులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా వోడ్నాల రామారావు మాట్లాడుతూ స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని యువత తమ జీవితంలో అతి ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్, సంపత్, జగదీష్, జన సైనికులు సాయి కృష్ణ, అనిల్, సురేష్, రంజిత్, శశి, సనాతన ధర్మ పరిరక్షణ హిందూ ఐక్యవేదిక సభ్యులు, జనసేన సైనికులు పాల్గొన్నారు.

## కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### టి. ఎస్. జె. యు అధ్యక్షులు: జోరిగే శ్రీనివాస్..

**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 12, ప్రజా జ్యోతి:**



మెట్ పల్లి పట్టణంలోని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా టి ఎస్.జె.యు అధ్యక్షులు జోరిగే శ్రీనివాస్ సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ .... కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ ప్రజలకు టి.ఎస్.జె.యు తరపున సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్తగా వ్యవహారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మురళి, సెక్రెటరీ తరి రాజశేఖర్, క్యాషియర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## షట్టర్ పగులగొట్టి..కిరాణా షాపులో చోరీ

### ★ అర్ధరాత్రి దాటిన తర్వాత దొంగల హల్ చల్

**కొడిమ్యాల, జనవరి 12, (ప్రజాజ్యోతి ):**

మండలంలో ఆదివారం తెల్లవారుజామున దొంగలు కిరాణా షాపులో చోరీకి పాల్పడ్డారు.స్థానిక ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలోని జగిత్యాల–కరీంనగర్ ప్రధాన రహదారిపై ఉన్న కిరాణా షాపులో ఆదివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు షెట్టర్ పగులగొట్టి చోరీకి పాల్పడ్డారని,క్యాష్ కౌంటర్ లో నుండి మూడు వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లారని షాపు యజమాని వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.గత రాత్రి జగిత్యాల పట్టణంలోని నాలుగు షాపుల్లో కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో కూడా దొంగతనాలు జరిగాయని,అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 100కు డయల్ చేయాలని తెలిపారు.




# క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానం లో కేపీఎస్ విద్యార్థులు

**కోరుట్ల జనవరి 12 ప్రజాజ్యోతి ప్రతినిధి**



వివేకా నంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పద్మశాలి సక్షేమ సంఘం పద్మశాలి యువత ఆధ్వర్యములో పద్మశాలి భవనము యందు వివేకానంద చరిత్ర ,మైథాలజీ మరియు వివిధ అంశాల యందు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అధి తులుగా కోరుట్ల ఎస్ఐ శ్రీకాంత్ మరియు మండల విద్యాధికారి గంగుల నరేషం పాల్గొని మాట్లాడుతు వివేకానందుని ఆశయాలను అందరం ఆచరించాలని వారు చెప్పిన విషయాలను ముఖ్యంగా నేటి విద్యార్థులు ఆచరించి విద్యలో ముందు వరుసలో ఉండాలని సూచించారు. అనంతరం క్విజ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ స్థానం లో నిలిచిన కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకొన్నారని పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ,పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్,మరియు పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించాలి

### – పంచాయితీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పని చేయాలి

### – మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి

**మల్లాపూర్ జనవరి 12 ప్రజాజ్యోతి**

ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించాలని మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ గ్రామంలో ఆదివారం పద్మశాలి సంఘం భవనం నిర్మాణం కోసం మజూరైన ఎంపీ నిధుల నుండి 04 లక్షల నిధులు మంజూరు కాగా ప్రొసీడింగ్ పత్రాలను సంఘ సభ్యలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పంచాయితీ స్థానిక ఎలక్షన్లలో గెలుపు లక్ష్యంగా పని చేయాలన్నారు.అలాగే బీజేపీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు వెళ్లి కేంద్ర పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలనీ కోరారు. పద్మశాలి సంఘం భవనం నిర్మాణంకు నిధులు మంజూరు చేసినందుకు మల్లాపూర్ పద్మశాలి సంఘం సభ్యులు, నాయకులు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల బిజెపి ఇంచార్జి వడ్డేపల్లి శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి , మల్లాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముష్కరి రాజ్ కుమార్, శక్తి కేంద్రం ఇంచార్జి కనుక రాకేష్, మొరపు జలపతి, బూత్ అధ్యక్షుడు ఇల్లేందుల మనోజ్ కుమార్, ఎర్ర రాజు, పద్మశాలి సంఘం అధ్యక్షులు సిరిపురం రవీందర్, ఉపాధ్యక్షులు చిప్ప భరత్, పోతు సురేష్, చిప్ప రాజం, చిప్ప లక్ష్మణ్, చింతకింద రాజు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్లలో కనిపించని వివేకానందుడి జయంతి వేడుకలు

### ఇదీ కోరుట్ల బిజెపి అధ్యక్షుడి నిర్వాకం

**కోరుట్ల జనవరి 12 ప్రజాజ్యోతి ప్రతినిధి**

మహనీయులు స్వామి వేవకానందుడి వేడుకలు నిర్వహించకపోవడం పట్టణ ప్రజల్లో సర్వత్తర విమర్శలు వెల్లువత్తుతున్నాయి.కోరుట్ల పట్టణంలో జాతీయ నాయకుల జయంతులు,వర్ధంతులు.. పండుగలు, ప్రత్యేక దినోత్సవాలు జరుపుకోవడంలో ఎప్పుడూ ముందుంటుంది.ఈ పండుగలను జరుపడంలో బిజెపి పార్టీ అందరికంటే ముందు వరుసలో ఉంటుంది.అయితే ఈసారి జనవరి -12 జాతీయ యువజన దినోత్సవం కోరుట్ల లో నిర్వహించలేదు.మహనీయుడు స్వామి వివేకానంద జయంతి రోజునే,ఈ యువజన దినోత్సవం జరుపుతుంటారు.కానీ ఇటీవల బిజేపి కోరుట్ల పట్టణశాఖ అధ్యక్షవర్గం ఎంపిక కాగా ఆ మహనీయుని జయంతి వేడుకలను నిర్వహించుకోకపోవడం వారి బాధ్యతారాహిత్యాన్ని చాటింది.మహనీయుడి జయంతిని జరపాకపోవడం పట్టణ ప్రజల్లో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఏరికోరి ఎన్నుకుంటే....**

కోరుట్ల భారతీయ జనతా పార్టీ కోరి కోరి మళ్ళీ అదే అసమర్ధ అధ్యక్షుడిని కోరి తెచ్చి పెట్టుకుంది. అతని అధ్యక్షతనలో పార్టీ ఎంత వినాశనం కొని తెచ్చుకుందో జిల్లా బీజేపీ వర్గానికి మొత్తానికి తెలుసు, అయినా అతనికే మళ్ళీ అధ్యక్ష పదవి ఇచ్చి కోరుట్ల పట్టణ బీజేపీ మునిగే నావల తయారు అయింది. అతని అధ్యక్షతనలో సీనియర్ నాయకులని కష్ట పడి పని చేసిన బీజేపీ బీజేవైఎం నాయకులని తిట్టిన సందర్భాలు చాలనే ఉన్నాయి. ఇవన్నీ ఎంపీ అరవింద్ దృష్టికి పోయినయో, లేదో తెలియదు కాని.. మళ్ళీ అతనికి ఇవ్వడం వలన కోరుట్ల పట్టణంలో ఎంపీ గారు జనాలకు చులకనగా కనపడ్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి.12-01-25 రోజున స్వామి వివేకానంద గారి జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం జరపాలని కూడా తెలియని వ్యక్తికి అధ్యక్ష ఇవ్వడం సిగ్గు చేటని కోరుట్ల ప్రజలు గుసగుసలు ఆడుతున్నారు. హిందూ భావాలు ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ఏబీవీపీ సంస్థల సిద్ధాంతాలు తెలియని వారికి ఇస్తే ఇలాగనే ఉంటదని ప్రతి ఒక్కరు కూడా గుసగుసలాడుతున్నారు.ఎందరో సీనియర్లు మరియు పార్టీకి తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా సిద్ధాంతంతో ఉన్నవారికి దక్కలేదు పార్టీ పదవి కార్యకర్తలు అందరూ కూడా కలిసి ముందుకు తీసుకోని ప్రయత్నం కూడా ఈ పట్టణ అధ్యక్షులకు లేదు మున్సిపాలిటీ ఎలక్షన్లో ఏవిధంగా ఉంటుందో కూడా ప్రజలందరూ కూడా ఊహించుకుంటున్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభిమానులు

**జగిత్యాల, జనవరి 12, (ప్రజా జ్యోతి )**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ సభ్యుల సమీక్ష సమావేశం లో పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పైన అనుచిత ప్రవర్తనకు నిరసనగా జిల్లా కేంద్రంలో తహసిల్ చౌరస్తా వద్ద పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభిమానులు,కాంగ్రెస్ నాయకులు.బీద మధ్యతరగతి ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల అమలు లో ప్రజా ప్రతినిధుల అభిప్రాయ సేకరణ సమీక్ష సమావేశం లో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందకుండా ఉద్దేశపూర్వకంగా రసాభాస చేసి సమావేశ మందిరంలో భంగం కలిగించి,ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పై వ్యక్తిగతంగా ఆరోపణలు చేయటం పై కౌశిక్ రెడ్డిని చట్టపరంగా శిక్షించాలని,దిష్టిబొమ్మ దహనం చేసి,నిరసన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు.